ప్రజాశక్తి
బుధవారం 21 ఫిబ్రవరి 2024 5
శ్రీ సత్యసాయి

శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పకడ్బందీగా ఎన్నికల నియమావళి అమలు

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఎన్నికల నియమావళిని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, ఓటర్లు ప్రశాంతంగా వారి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించాలని కలెక్టర్ అరుణ్ బాబు అధికారులకు సూఇంచారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ఉదయం, సాయంత్రం రెండు విడతలుగా ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఫ్లయింగ్ స్క్వాడ్, ఎన్నికల ఖర్చులు, వ్యయ పర్యవేక్షణ కమిటీ, వీడియో సర్వేలెన్స్ టీం, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, అకౌంట్ టీం, తదితర సభ్యులకు అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం వరకు పుట్టపర్తి, కదిరి, ధర్మవరం ఆ తర్వాత పెనుగొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గాలకు సంబంధించిన ఆయా బృందాలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే వారందరూ పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన రోజు నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు నమోదు చేయాలన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 30 రోజుల్లో ఖర్చుల వివరాలను అందించాల్సి ఉంటుందన్నారు. రాజకీయ పార్టీ అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలో బహిరంగ సభలు, రోడ్‌షోలు అన్నింటినీ వీడియో సర్వే లెన్స్ టీం ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కొండయ్య, ఆర్డీవోలు భాగ్యరేఖ, వంశీకష్ణ, వెంకట శివరామిరెడ్డి. ట్రైనర్ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్లు అంజయ్య, కిరణ్‌కుమార్, రాజ్‌కుమార్, ఆదాయ పన్ను అధికారులు పాల్గొన్నారు.

ఈఎస్ఐకి జాగా కరువు,!

- ఏడాదిన్నరగా స్థల పరిశీలనకే పరిమితం
- డిస్పెన్సరీలతోనే సరి
- రెఫరల్ ఆసుపత్రులూ లేవు
- అందని ద్రాక్షలా కార్మికులకు మెరుగైన వైద్యం

ప్రజాశక్తి-అనంతపురంప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏడాదిన్నరగా ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి జాగా దొరకలేదు. ఆసుపత్రి మంజూరై 18 మాసాలు పూర్తయినా స్థలం దొరక్క నిర్మాణాలు ప్రారంభం అవలేదు. మరోవైపు రెఫరల్ ఆసుపత్రులు కూడా స్థానికంగా లేకపోవడంతో కార్మికులు, వారి కుటుంబాలు అనారోగ్యం బారినపడితే లక్షలు ఖర్చు పెట్టుకుని వైద్య సేవలు పొందాల్సిన దుస్థితి నెలకొంది. ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఖరారు చేయడంలోగాని, రెఫరల్ ఆసుపత్రులను కేటాయించే అంశంపైగాని పాలకులు పట్టించుకుంటున్న పాపానపోలేదు.

ఏడాదిన్నర క్రితం ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు

2022 మార్చిలో రాష్ట్ర వ్యాప్తంగా ఏడు ప్రాంతాల్లో ఆసుపత్రులను మంజూరు చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెనుకొండ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ధారించారు. ఇప్పటికీ స్థల నిర్ధారణ పూర్తవలేదు. రెండు పర్యాయాలు కేంద్ర ఈఎస్ఐ అధికార బృందం పర్యటించి కూడా వెళ్లింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి చొరవ లేకపోవడంతో ఈ ఆసుపత్రి ఎక్కడ ఏర్పాటు చేయాలన్న దానిపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొత్తం అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులే అందరూ ఉన్నప్పటికీ దీనిపై దృష్టి సారించిన దాఖలాల్లేవు. హిందూపురం పార్లమెంటు సభ్యులుగానున్న గోరంట్ల మాధవ్ సైతం దీని ఏర్పాటుకు కృషి చేయాలేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

డిస్పెన్సరీల్లో ప్రాథమిక చికిత్సతోనే సరి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇఎస్ఐ పరిధిలో 40 వేల మందికిపైగా కార్మికులున్నారు. యజమాన్యాల తరుపున ఈఎస్ఐకు కొంత మొత్తాన్ని రెగ్యులర్‌గా చెల్లిస్తున్నారు. వీరికి కార్మిక శాఖ ద్వారా ఈఎస్ఐ నుంచి అవసరమైన వైద్య సేవలందాల్సి ఉంది. ఇందుకుగానూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం, హిందూపురంలో రెండు డిస్పెన్సరీలున్నాయి. అక్కడ ప్రాథమిక వైద్యం వరకు అందించడానికి వీలుంది. ఏదైనా క్లిష్టతరమైన ఆరోగ్య సమస్యలొస్తే మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలందించాల్సి ఉంటుంది. దీనికి గతంలో రెండు ప్రయివేటు ఆసుపత్రులకు రెఫర్ చేసేవారు. ఇప్పుడు ఆ రెఫరల్ ఆసుపత్రులను కూడా తొలగించారు. ఏదైనా ఆరోగ్య సమస్య తీవ్రంగా ఉంటే తిరుపతికెళ్లాల్సి ఉంటుంది. అక్కడా పరీక్షించి మెరుగైన వైద్యమందివ్వాలంటే అక్కడి నుంచి వారు రెఫర్ చేయాల్సి ఉంటుంది. దీంతో కార్మికులకు ఈఎస్ఐ ద్వారా వైద్యమందటం ఇబ్బందికరంగా మారింది. కనీసం రెఫరల్ ఆసుపత్రులను అయినా స్థానికంగా ఉండే విధంగా చూడాలని కోరుతున్నారు.

కళ్యాణమస్తు.. షాదీతోఫా అందజేత



లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ కళ్యాణమస్తు షాదీ తోఫా కింద అక్టోబర్, డిసెంబర్-2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 416 మంది జంటలకు రూ.3.10 కోట్లు మంజూరు అయ్యిందని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. మంగళవారం తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయం నుంచి అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలలోకి నగదును జమ చేశారు. ఇందుకు సంబంధించిన జిల్లా స్థాయి కార్యక్రమాన్ని కలెక్టరేట్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసింహ, అగ్రిగోల్డ్ జిల్లా ఛైర్మన్ అవుటాల రమణారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్ పాల్గొన్నారు. లబ్ధి లబ్ధిదారులు ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్, ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు.

బిల్లులు చెల్లించకుంటే పనులు చేయలేం..!

అధికారులకు తెగేసి చెప్పిన కాంట్రాక్టర్లు

బిల్లులు చెల్లించాలని కోరుతూ మున్సిపల్ ఎంఇ వెంకట రమణకు వినతిని ఇస్తున్న కాంట్రాక్టర్లు

ప్రజాశక్తి-హిందూపురం

'పనులను పూర్తి చేసి నెలలు గడుస్తోంది.. వీటికి సంబంధించి బిల్లుల ఇవ్వలేదు. ఇప్పుడు మళ్లీ కొత్త పనులు చేయాలని చెబుతున్నారు. పాత బిల్లులు ఇస్తేనే కొత్త పనులు చేస్తాం. లేకపోతే మా వల్ల కాదు' అంటూ గుత్తేదారులు మున్సిపల్ అధికారులకు తెగేసి చెప్పారు. హిందూపురం పురపాలక సంఘం వ్యాప్తంగా ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, పనులకు అగ్రిమెంట్ చేసుకున్న కాంట్రాక్టర్లు పనులను త్వరతగితిన పూర్తి చేయించే విషయంపై మంగళవారం నాడు మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటరమణ, డిఈఈ బాల సుబ్రమణ్యంలు కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. అగ్రిమెంట్ చేసుకున్న పనులను ప్రారంభించాలని అధికారులు కోరారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు బిల్లుల చెల్లింపుపై తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. పురపాలక సంఘంలో వివిధ వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తిచేసి నెలలు గడుస్తున్నా బిల్లులు మంజూరు చేయలేదన్నారు. ప్రభుత్వం వివిధ నిబంధనలు తీసుకొచ్చి బిల్లుల మంజూరులో పూర్తి జాప్యం చేస్తోందన్నారు. బిల్లులు రాకపోవడంతో పనులు కోసం చేసిన పెట్టుబడులు కూడా చేతికిరావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టెండర్ పూర్తయిన అనంతరం అభివృద్ధి పనులు ప్రారంభించాడానికి సైతం ఎన్నో నిబంధనలు పెట్టారని, ఆ నిబంధనలు పూర్తిగా పాటించి గడువులోగా పనులను పూర్తి చేశామన్నారు. నిబంధనలతో పాటు ప్రభుత్వం తీసుకొచ్చిన థ్రీ ఆడిట్ వల్ల పూర్తి చేసిన అభివృద్ధి పనుల బిల్లులను ఆన్‌లైన్‌లో ఎక్కించడానికి నెలలు పడుతోందన్నారు. ఆన్‌లైన్‌లో ఎక్కించిన అనంతరం బిల్లులు ఎప్పుడు వస్తాయో తెలియడం లేదన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో 15వ ఆర్థిక సంఘం కింద పూర్తి చేసిన పనులకు సంబందించి రూ.2కోట్లు, మున్సిపల్ సాధరణ నిధుల నుంచి మంజూరు చేసిన పనులకు రూ.కోటి, గడప గడపకు మన ప్రభుత్వం కింద పూర్తి చేసిన పనులకు సంబంధించి రూ.కోటి ప్రకారం మొత్తం రూ.4కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పూర్తి చేసి ఆన్‌లైన్ చేయని పనులకు సంబంధించి సుమారు రూ.3కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఒక్క హిందూపురం పురపాలక సంఘంలోనే దాదాపు రూ.7కోట్ల వరకు పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులు రావాల్సి ఉందన్నారు. ఇన్ని బిల్లులు పెండింగ్‌లో ఉండి మళ్లీ పనులను చేయాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. పెండింగ్ బిల్లులు మంజూరు చేస్తేనే తాము అభివృద్ధి పనులను ప్రారంభిస్తామన్నారు. పనులు పూర్తయిన వెంటనే చెక్కుల రూపంలో బిల్లులు ఇస్తామనే హామీ ఇస్తే తాము అభివృద్ధి పనులు చేస్తామని అధికారులకు తెగేసి చెప్పారు. కాంట్రాక్టర్లు చెప్పిన ఈ విషయంపై ఇంజినీర్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజతో చర్చించారు. ఆమె అన్ని సమస్యలను విని ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేరని, ఆయన వచ్చిన అనంతరం ఈ విషయాలపై ఒక రోజు సమావేశం ఏర్పాటు చేసుకుందామని చెప్పారు. కాంట్రాక్టర్లు ఎవరు ఆధైర్యపడాల్సిన అవసరం లేదని, పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులను త్వరతగితిన మంజూరు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఛైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. అవసరమైతే స్థానిక ఇన్‌ఛార్జి దీపిక దృష్టికి తీసుకెళ్లి ఆమె ద్వారా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డితో మాట్లాడుదామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

చిక్కీలను పంపిణీ చేస్తున్న కుశాల్ హెల్త్ కేర్ క్లీనిక్ ప్రతినిధులు

చిన్నారులకు చిక్కీలు పంపిణీ

ప్రజాశక్తి-హిందూపురం

మండల పరిధిలోని అప్పలకుంట గ్రామ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు వాసవ్య మహిళా, మండలి విప్రో కేర్ సహకారంతో కుశాల్ హెల్త్ కేర్ క్లీనిక్ వారు స్పైరులిన చిక్కీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఒ రెడ్డి రమణమ్మ, విప్రో ప్లాంట్లు హెచ్‌ఆర్ రామకృష్ణారావులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ గ్రామాల్లో టీబీ, బ్రెస్ట్ కాన్సర్, గర్భశయ సంబంధిత వాటిపై అవగాహన కల్పిస్తు వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. సేవలను మరింత విస్తృతం చేయాలని అంగన్వాడీ కేంద్రాల్లో చెక్కీల పంపిణీని ప్రారంభించామన్నారు. సిడిపిఒ రెడ్డి రమణమ్మ మాట్లాడుతూ గ్రామాల్లో కుశల్ క్లీనిక్ చేస్తున్న సేవలపై ప్రశంశించారు. సేవలతో పాటు 220 మంది అంగన్వాడీ చిన్నారులకు దత్తత తీసుకుని వారికి పౌష్టిక ఆహారం అందించడానికి ముందుకు రావాడం అభినందనీమన్నారు. కోఆర్డినేటర్ సువర్ణ మాట్లాడుతూ స్పిరులినాతో సమద్ధిగా ఉన్న పోషకాహార అల్పాహారం, పిల్లల పోషకాహారాన్ని పెంచడానికి కొనసాగుతున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ చిక్కీలు పంపిణీ చేశామన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ప్రజాశక్తి-హిందూపురం

గ్రామంలో ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు నాటిన ప్రతి మొక్కను గ్రామస్తులు కాపాడుకోవాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు మేలు చేసిన వారం అవుతామని బాలయేసు డిగ్రీ కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారి అశ్వర్థ నారాయణ తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపులో భాగంగా పరిగి మండలం కోనాపురం గ్రామంలో మొక్కల సంరక్షణ- పర్యావరణ పరిరక్షణ అనే నినాదంతో గ్రామంలో గుడి, చర్చి, ఊరి రచ్చబండ తదితర ప్రాంతాల్లో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి అశ్వర్థ నారాయణ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను చక్కగా సంరక్షిస్తే, అవి పర్యావరణాన్ని రక్షించి, సకాలంలో వానలు కురిసేటట్లు చేస్తాయన్నారు. అనంతరం గ్రామంలో మండల ఆరోగ్య శాఖ నిర్వహించిన హెల్త్ క్యాంపులో భాగంగా గ్రామస్తులకు బీపీ. షుగర్ పరీక్షలను చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శివరామ రెడ్డి, హరీష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

వృద్ధులపై ప్రేమను చూపిద్దాం

వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి-హిందూపురం

వృద్ధులపై ప్రతి ఒక్కరూ ప్రేమాభిమానాలతో మెలగాలని న్యాయవాదులు తెలిపారు. మంగళవారం స్థానిక బాలాజీ నగర్‌లోని వద్ధాశ్రమంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీపీ శ్రీనివాస్ రెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ వద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పట్ల కుటుంబ సభ్యులు బాధ్యతాపూర్వకంగా వ్యవహరించాలన్నారు. అనంతరం వద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సుదర్శన్, ఈశ్వరప్ప, వద్ధాశ్రమ నిర్వాహకులు గంగాధర్, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు, లోక్ అదాలత్ సిబ్బంది శారద పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

మడకశిర : మండల పరిధిలోని గౌడనహళ్లి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్‌డిటి, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ అందరి భాద్యత అనే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆర్‌డిటి టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుతం సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మడకశిర ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి అధికారిణి నాగ మల్లేశ్వరి, మండల విద్యాధికారి నరసింహమూర్తి, ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, మహిళా పోలీస్ అనురాధ, ఆర్డీటీ సిఒ లక్ష్మణమూర్తి చిన్నారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'మళ్లీ మన మడకశిర'

మడకశిర : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా మళ్లీ మన మడకశిర కార్యక్రమాన్ని ప్రారంభించారు. సి డబ్ల్యు సి మెంబర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి, డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సుధాకర్, రొళ్ల మండల కన్వీనర్ ఎస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గ పరిధిలోని రొళ్ల మండలం రత్నగిరి పంచాయతీ బాజెయ్యపాలెం గ్రామంలో మళ్లీ మన మడకశిర కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండురంగారెడ్డి, నాగరాజు, జగన్నాథం, గంగప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయండి

రొద్దం : గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి పిలుపునిచ్చారు. మండలంలోని బీదానపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులతో మంగళవారం మండలంలో ఆర్. మరవపల్లిలో ఆయన స్వగృహంలో నాయకులతో సమావేశమయ్యారు. రాబోయే ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మంజు, బీదనపల్లి గ్రామం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

'జలకవనం' పోస్టర్లు విడుదల

మడకశిర : సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జలకవనం (రాయలసీమ జిల్లాలో నీటి సమస్యలపై కవిసమ్మేళనం) పోస్టర్లను మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ హరి, నియోజక వర్గ కన్వీనర్ డాక్టర్. శివన్న, రైతు సంఘం నాయకులు వేమరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విధినిర్వహణలో పారదర్శకత పాటించాలి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

బిఎల్వోలు బిఎల్ఎలు పారదర్శకతో కూడిన విధులను నిర్వర్తించి ఓటరు జాబితాను తయారు చేయాలని ఈఆర్వో ఎం. వెంకట శివ రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అర్హత కలిగిన వారందరికీ ఓటు హక్కును కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంబాబు, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, డీఏవో రమేష్ బాబు, వైసిపి, టిడిపి, బిజెపి, జనసేన, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే వైసిపి ధ్యేయం : మంత్రి ఉషశ్రీచరణ్

సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న మంత్రి

ప్రజాశక్తి -పెనుకొండ

జగనన్నతోనే ప్రతి గడపకు సంక్షేమం సాధ్యమని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని 5వార్డు బోయపేటలో మంత్రి పర్యటించారు.ఈ సందర్భంగా మంత్రి ఉషశ్రీ చరణ్, ఆమె భర్త చరణ్ రెడ్డి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బోయపేట, అర్బన్ కాలనీ లో ఇంటింటికి తిరుగుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ ఉమర్ ఫరూక్, వైస్ ఛైర్మన్ సునిల్, ఎజిపి భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, బోయ బాబు, తయూబ్, రఘునాథ్ రెడ్డి, రామాంజి, గణేష్, యాసిన్, సద్దాం, క్రిష్టప్ప, శేషాద్రి, భాస్కర్ నాయక్, జెడ్పీటీసీ శ్రీరాములు, ఎంపీపీలు గంగమ్మ వెంకటరత్నం,గీతా రామ్మోహన్ రెడ్డి, ఇస్లాపురం సింగిల్ విండో అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి అంతిమరోజులు : కందికుంట

విలేకరులతో మాట్లాడుతున్న కందికుంట

ప్రజాశక్తి - కదిరి టౌన్

రాష్ట్రంలో అధికార వైసీపీని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. ఈసందర్భంగా మంగళవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కందికుంట మాట్లాడారు. రాప్తాడు లో నిర్వహించిన సిద్ధం సభలో మీడియా ఫోటో గ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సభను కవర్ చేయడానికి వెళ్లిన మీడియా వారిని రాజకీయ కోణంలో చూసి దాడి చేయడం పిరికిపంద చర్య అని విమర్శించారు. వైసీపీ హయాంలో చేసిన అభివృద్ధి ప్రజలకు చూపించాలని సవాల్ విసిరారు. ప్రజలు వైసీపీని తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, అహ్మద్ అలీ, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

బత్తల హరిప్రసాద్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న దృశ్యం

విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వానం

ప్రజాశక్తి - కదిరి టౌన్

నల్లచెరువు మండలం, గోర్లవండ్లపల్లిలో నిర్వహిస్తున్న సీతారామ, లక్ష్మణ,ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి వైసిపి రాష్ట్ర బిసి విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్‌ను నిర్వాహకులు ఆహ్వానించారు. నల్లచెరువుకు చెందిన బసిరెడ్డి, విశ్వనాథ రెడ్డి, దశరథ నాయుడు, సర్పంచి సమీవుల్లా, ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం బత్తర హరిప్రసాద్‌ను కలిసి విగ్రహప్రతిష్టాపనకు రావాలని ఆహ్వానించారు.

నేడు బీసీల అఖిలపక్ష సమావేశం

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

అఖిలపక్ష ఐక్యత సమావేశం బుధవారం స్థానిక శిల్పారామంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం మాట్లాడుతూ పుట్టపర్తి సర్కిల్ నుండి ఉదయం 10 గంటలకు శిల్పారామం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అక్కడ బీసీల ఐక్య సమావేశం అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని చెప్పారు. బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షులు నామాల శంకర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో బీసీల ఐక్యత రాజ్యాధికారం కోసం పోరాటం తదితర అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామన్నారు.బీసీ నాయకులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

వాల్మీకుల సంక్షేమానికి కృషి

ముదిగుబ్బ : సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో వెనుకబడి జీవనం సాగిస్తున్న వాల్మీకి బోయల సంక్షేమానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం జిల్లా నూతన అధ్యక్షులు కనుమ ప్రభాకర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయ వాల్మీకుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

'పల్స్ పోలియో'పై సమావేశం

పుట్టపర్తి రూరల్: మార్చి నెలలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి ఎస్‌వి. కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జాతీయ పల్స్ పోలియో పై సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పుట్టపర్తి, కదిరి, ధర్మవరం డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే పర్యవేక్షణ అధికారులకు పల్స్ పోలియో కార్యక్రమంపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

నియోజకవర్గ అభివృద్ధిపై టిడిపి సెల్ఫీ ఛాలెంజ్

ప్రజాశక్తి రొద్దం

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే నియోజకవర్గ అభివృద్ధి చెందిందని పెనుగొండ మాజీ ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు వెళ్లి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామ గ్రామాన పాఠశాలలు, ప్రతి 5 కిలోమీటర్ల ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేశామన్నారు. 1995లో తాను జెడ్పీ చైర్మన్‌గా ఉన్నప్పుడు మండలంలో రెండే రెండు ప్రభుత్వ హై స్కూల్స్ ఉండేవని అనంతరం 9 ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేశామని ఇవనీన చంద్రబాబు హయాంలోనే జరిగాయని అన్నారు. విద్య కూడా ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. 2019నుంచి ఇప్పటి వరకు వైసిపి ప్రభుత్వంలో ఎక్కడైనా అభివృద్ధి జరిగిందా అని సవాల్ చేశారు. ఈ కార్యక్రమం పార్టీ కన్వీనర్ నరహరి, చంద్రశేఖర్ నాయుడు, హరీష్, వాల్మీకి చంద్రశేఖర్, ఈడిగ శ్రీనివాసులు, మురళి, భూపాల్, రొద్దకంపల్లి నాగరాజు, అంజినప్ప, ఓబులేసు, రామచంద్ర, ధర్మ పాల్, నాగరాజు, రాజప్ప, కసప్ప, రుద్రప్ప టి ఎన్ ఎస్ ఎఫ్ హరి, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెల్ఫీ చాలెంజ్ చేస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి

తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ప్రతి ఇంటికీ తాగునీరందిస్తాం : ఎమ్మెల్యే కేతిరెడ్డి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా తాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పోతులనాగేపల్లి లేఅవుట్‌లోని జగనన్న హౌసింగ్ కాలనీలో జలజీవన్ మిషన్ పథకం కింద రూ.7.35 కోట్లతో చేపట్టిన రక్షిత తాగునీటి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు గత టీడీపి.హయాంలో ధర్మవరం ప్రాంతంలో నీటి కోసం ట్యాంకర్ల వద్ద మహిళలు కొట్టుకున్న సందర్భాలను చూశామన్నారు. తాను ఎమ్మెల్యేగా వచ్చిన తరువాత ధర్మవరం పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపామన్నారు. ధర్మవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో తాను పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ రషీద్ ఖాన్, డీఈ శాంతన్న, ఏఈ ప్రసాద్, హౌసింగ్‌ఏఈ బాలాజీ, పోతులనాగేపల్లి సర్పంచి మౌనికారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ వేముల జయరామిరెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డిబాలిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గుర్రంశీన, కౌన్సిలర్లు మాసపల్లి సాయి,చందమూరి నారాయణరెడ్డి, పెనుజూరి నాగరాజు, కడప రంగస్వామి,మేడాపురం వెంకటేశులు, గోరగాటి పురుషోత్తంరెడ్డి, నాయకులు సానే నరసింహారెడ్డి, చాంద్‌బాషా, ఉడుముల రాము, తోపుదుర్తి వెంకటరాముడు, తీర్థాల వెంకటరమణ స్వామి, అమీర్‌బాషా, పోతులనాగేపల్లి వెంకట్రామిరెడ్డి, నర్సిరెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి రొద్దం

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మంగళవారం మండలంలోని టింబెక్టివ్ కలెక్టివ్, చిగురు సంస్థల ఆధ్వర్యంలో చిన్నపిల్లలు, యువత, వనరుల కేంద్రం సభ్యులు సైన్స్ ఫెయిర్ నిర్వహించినట్లు సంస్థ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతంలోని పిల్లలందరికీ సైన్స్ పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. పిల్లలు సృజనాత్మకంగా పెంచుకోవడం కోసం ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని చిగురు కోఆర్డినేటర్ రామన్న తెలిపారు. పిల్లలలో ఆలోచించే విధానం, మూఢనమ్మకాలను వదిలి సృజనాత్మకతను పెంపొందించుకోవడం, పిల్లలు శాస్త్రీయంగా, పరిశోధనాల ద్వారా తెలియజేసే పద్ధతిని సైన్స్ అని ఆర్ట్స్ డిజైన్ కోఆర్డినేటర్ అడవి రాముడు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలో దాదాపు 100 మంది విద్యార్థులు 48 నమూనాలను ప్రదర్శించారు. మండలంలోని స్థానిక జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థులు, శ్రీ టీచ్ హైస్కూల్ విద్యార్థులు, ఎం జె బి, కస్తూరిబా పాఠశాల విద్యార్థులు, మదర్ ఇంగ్లీష్ మీడియం,దొడగట్ట,రెడ్డిపల్లి, చోలే మరి తదితర పాఠశాలల నుంచి విద్యార్థులు వచ్చి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టింబక్టివ్ కలెక్టివ్ సంస్థ సిబ్బంది రాధాదేవి, ఆనంద్, వాలంటీర్లు మోహన్, శిరీష, రాధిక, సురేంద్ర, ఆయా పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులతో పాటు దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్

ట్రాక్టర్‌లో అక్రమంగా తరలుతోన్న కలప

మడకశిరలో పర్యావరణానికి తిలోదకాలు

ఇష్టారాజ్యంగా చెట్ల నరికివేత పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి మడకశిర

మడకశిర ప్రాంతంలో పర్యావరణానికి తిలోదకాలు ఇచ్చారు. ఇష్టారాజ్యంగా చెట్లను నరికివేస్తున్నా సంబందిత అధికారులు పట్టించుకోవటం లేదన్న విమర్శలు వినపడుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా అడవుల్లో చెట్లను నరికి పట్టపగలే అక్రమంగా చెట్లు తరలిస్తున్నారు. ఉన్న అడవులు కాస్తా బుగ్గిపాలు చేస్తే భవిష్యత్తు మాటేమిటన్న ప్రశ్నలు వినపడుతున్నాయి. విధి నిర్వహణలో అలసత్వం వహించి స్వార్థ ప్రయోజనాల కోసం అక్రమ కలప దారులతో సంబందిత అధికారులు చేతులు కలుపుతున్నారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. ఇప్పటికైనా సంబందిత ఉన్నతాధికారులు స్పందించి పర్యావరణాన్ని పరిరక్షించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సభ్యులు భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.

వికలాంగులకు ఆర్థికసాయం

కదిరి టౌన్: కదిరి తాలూకా లోని న్యూ క్రాంతి డిజేబుల్ యూత్ వెల్ఫేర్ సొసైటీ వికలాంగుల కోసం వైసిపి ఇన్‌ఛార్జి బిఎస్ మక్బూల్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు ఆయన రూ. 90వేలను అందజేశారు. అనంతరం మాక్బుల్ మాట్లాడుతూ వికలాంగుల అభివృదికి తనవంతుగా సాయం అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇంతియాజ్ , వెంకటనారాయణ రమేష్ , షాకీర్ ,గోవర్ధన్ , లక్ష్మీదేవి , జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి మక్బూల్

మహారాజశ్రీ కదిరి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. NO:100/2023

Between:
గణాదిపల్లి జ్యోతి W/o గణాదిపల్లి హనుమంతురెడ్డి D/o పూల సుధాకర్ రెడ్డి, వయస్సు 32 సం॥లు, హిందూ, గృహిణి, R/o D.No:2-39, కడపలవాండ్లపల్లి గ్రామం, H/o తవళంమర్రి , నల్లచెరువు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...పిటీషనర్

మరియు

గణాదిపల్లి హనుమంతురెడ్డి S/o జి.శంకర్‌రెడ్డి, వయస్సు 37 సం॥లు, హిందూ, ప్రయివేటు ఎంప్లాయి, R/o D.No:3-8, బంద్రేపల్లి గ్రామం, H/o తవళంమర్రి, నల్లచెరువు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...రెస్పాండెంట్

రెస్పాండెంట్‌కు సమను

ఇందుమూలంగా మీకు తెలియజేయడము ఏమనగా పైన తెలిపిన H.M.O.P.NO:100/2023 లో పిటీషనర్ రెస్పాండెంట్ విడాకులు కొరకు, పైన తెలిపిన కోర్టులో H.M.O.P. వేసియున్నారు. పై కోర్టు వారు మీ హాజరు 29/02/2024 కి వాయిదా వేసియున్నారు. కావున పైన తెలిపిన కోర్టు నందు ఉదయం 10:30 గం॥లకు నావు ప్రత్యేక్షంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై నీ యొక్క వాదనలు, అభ్యంతరములు తెలియపరుచుకోవలెను. అట్లు హాజరు కానీ యెడల పైన తెల్పిన H.M.O.P. నీ పరోక్షమున తీర్మాణించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:29/02/2024
స్థలం:కదిరి

ఎ.క్రిష్ణమూర్తి M.A, L.L.B,
పిటీషనర్ తరుపు న్యాయవాది, కదిరి.
సెల్:9440310692,8886389692

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కదిరి
O.S. NO:231/2022

Between:
కోనా ఆంజినేయులు S/o లేట్ చిన్నచెంద్రాయుడు, వయస్సు 66 సం॥లు, హిందూ, న్యాయవాది R/o శిరిగారిపల్లి (గ్రా) H/o మల్లేపల్లి, ముదిగుబ్బ మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. Now R/o D.No:4-5-182, బాలాజీ టాకీస్ రోడ్డు, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా. సెల్:9390000369 ...వాది

ఎదిరి

కోనా చిన్నక్క W/o చిన్నచెంద్రాయుడు, వయస్సు 82 సం॥లు, శిరిగారిపల్లి (గ్రా) H/o మల్లేపల్లి, ముదిగుబ్బ మండలం, శ్రీ సత్యసాయి జిల్లా
మరియు 6 మంది ఇతరులు
...ప్రతివాదులు(1 to 7)

2వ ప్రతివాదికి దావా సమను

బి.రాములమ్మ W/o బి.చిన్న వెంకటస్వామి, హిందూ, గృహిణి, వయస్సు 63 సం॥లు, R/o D.No:6-72, ఎల్లుట్ల గ్రామము, పుట్లూరు మండలం, అనంతపురం జిల్లా.

ఇందుమూలంగా మీకు తెలియజేయడము ఏమనగా 2 వ ప్రతివాది అయిన పైన తెలిపిన దావాను వాది, ప్రతివాదులపై భాగపరిష్కారపు దావా వేసి యున్నారు. పై దావాలో 2వ ప్రతివాది అయిన నీవు పైన తెల్పిన కోర్టు వారి ఎదుట నీవు గానీ, నీ తరుపు వకీలు ద్వారా గానీ వాయిదా తేది 06/03/2024 వ తేదిన ఉ॥10:30॥లకు పై తెల్పిన కోర్టులో హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని నీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది:06/03/2024
స్థలం:కదిరి

ఎ.క్రిష్ణమూర్తి M.A, L.L.B,
పిటీషనర్ తరుపు న్యాయవాది, కదిరి.
సెల్:9440310692,8886389692

పేరు మార్పు

నేను, బాలకృష్ణ అల్వాకుల నాగేష్(పాత పేరు) S/o బాలకృష్ణ H.No:6-4-2, శంకరప్ప స్ట్రీట్ DL-రోడ్ హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా. నా పేరు బాలకృష్ణ అల్వాకుల నాగేష్ (పాత పేరు) నుండి అల్వాకుల నాగేష్ (కొత్త పేరు) గా మార్చడం. అందుకే నన్ను అల్వాకుల నాగేష్‌గా పిలుస్తున్నారు.

పేరు మార్పు

నేను, A.V కేశవయ్య చెట్టి (పాత పేరు) S/o A.G వరదరాజులు H.No:6-7-3042, శంకరప్ప స్ట్రీట్ DL-రోడ్ హిందూపురం,శ్రీ సత్యసాయి జిల్లా. నా పేరు ఎ.వి. కేశవయ్య చెట్టి (పాత పేరు) నుండి ఎ.వి. కేశవ (కొత్త పేరు) గా మార్చడం. అందుకే నన్ను అన్ని ప్రయోజనాల కోసం ఎ.వి.కేశవ అని పిలుస్తున్నారు.

'విద్యార్థీ.. మేలుకో భవిష్యత్‌ను కాపాడుకో...'

ప్రజాశక్తి - మడకశిర

పట్టణంలోని జూనియర్ కళాశాల లో మంగళవారం తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కల్లుమర్రి వినయ్ అధ్వర్యంలో విద్యార్థి మేలుకో భవిష్యత్తు కాపాడుకో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వినయ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యార్థులను నయవంచనకు గురిచేశారని విమర్శించారు. అసమర్థ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిసంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు సీతారామ కళ్యాణోత్సవం

ప్రజాశక్తి కదిరి అర్బన్

కదిరిలో బుధవారం సీతారామ కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు సేవా భారతి అధ్యక్షులు మట్ట చిన్నరాయి శెట్టి తెలిపారు.. మంగళవారం స్థానిక వాసవి మాతా మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీతారామ కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా చాగంటి కోటేశ్వరరావు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు ఈ సందర్భంగా కోరారు.

తాగునీటి సౌకర్యం కల్పించండి

ప్రజాశక్తి - గోరంట్ల

మండలంలోని పాలసముద్రం సమీపాన ప్రభుత్వ భూమిలో స్థలాలు లేని పేదలు ఎనిమిది నెలల నుండి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని వారికి తాగునీటి సౌకర్యం కల్పించాలని సిఐటియు, కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య సిఐటియు మండల కార్యదర్శి కొండా వెంకటేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ముదిగుబ్బ : మండలంలోని రాళ్లఅనంతపురం గ్రామానికి చెందిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన హనుమంతరెడ్డి(42) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య అనిత, కుమారుడు వరుణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

కర్నాటక మద్యం స్వాధీనం

తనకల్లు : మండలంలోని పెద్దపల్లి గ్రామ శివారులో కర్నాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ధరణిబాబు తెలిపారు. మద్యం సరఫరా చేస్తున్న భూక్య రామాంజులు నాయక్‌ను అదుపులోకి తీసుకుని అతనివద్ద నుంచి 125 ఐవాట్స్ చీర్స్ విస్కీని ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నాటుసారా ఊట ధ్వంసం

తలుపుల: మండల పరిధిలోని ఈదలకుంట్లపల్లి పంచాయతీ భూపతి వారి పల్లి గ్రామ సమీపంలోని నాటుసారా తయారీ స్థావరాలపై స్థానిక ఎస్ఐ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా 15 లీటర్ల ఉటను ధ్వంసం చేసి ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ చెప్పారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

మడకశిర : మండల పరిధిలోని గౌరీపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మంజునాథ్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న మంగళవారం మంజునాథ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ రామాంజనేయలు, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణ, నాగరాజు, చిరంజీవి పాల్గొన్నారు.

వైసీపీ పతనం ఖాయం : టిడిపి

ధర్మవరం టౌన్ : రాష్ట్రంలో ఆరాచక, విధ్వంస పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వం పతనం ఖాయమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్ జోస్యం చెప్పారు. టీడీపీ పట్టణ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం 10వ వార్డులో బాబుష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి మినిమ్యానిఫెస్టో పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బీరే గోపాలక్రిష్ణ, టీడీపీ నాయకులు భీమనేని ప్రసాద్‌నాయుడు, శీలామూర్తి, తలారి చంద్రమోహన్ బాబు, చింతపులుసుపెద్దన్న, అంబటిసనత్, రాళ్లపల్లిషరీఫ్, రహీంబాషా, మాదన సుబ్బయ్య, జిలకరశీన, గోసల శ్రీరాములు, మాధవరెడ్డి, మారుతీస్వామి, శ్రీనివాసులు, గంగారపురవి, అంకేదుర్గేశ్, నాగేంద్ర, బీరేశీన, వీర, వాసుదేవ, షెకావలి, ఫారూక్, తెలుగుమహిళలు మాదనమహేశ్వరి, స్వర్ణకుమారి, శారద, నాగరత్న, చౌడమ్మ, అఖిలమ్మ, భాను, మీనాక్షమ్మ, మున్ని, యశోద, వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీలో టిడిపి నాయకులు

వాలంటీర్ల సేవలు అభినందనీయం

మడకశిర : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మంగళవారం గ్రామ వాలంటీర్ల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ వాలంటీర్లుగా ఎంపికైన వారికి నగదు బహుమతి, బ్యాడ్జ్ అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ వాలంటీర్ల సేవలను గుర్తించిన జగనన్న భవిష్యత్తులో వారికి మరింత మేలు చేకూరుస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ జయరాజు, కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర, ఎంపీపీ కవితా సత్యనారాయణ, కౌన్సిలర్ ఈశ్వర్, ఎస్ఎల్ కృష్ణమూర్తి, అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్‌నిర్మాణానికి భూమిపూజ

ఓబుళదేవర చెరువు : మండలంలోని అల్లాపల్లి గ్రామ సమీపాన ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి మంగళవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ పంచ రత్న సురే ష్ శర్మ చేత భూమి పూజ చేశారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ జి. వెంకటేశ్వర్ ప్రసాద్, మాజీ సర్పంచ్ రంగారెడ్డి ,ఉపాధ్యాయులు నాగరాజ్, తిరుపాల్ నాయక్, వెంకటనారాయణ, సీతారామయ్య, శ్రీనివాసులు రెడ్డి దితరులు పాల్గొన్నారు.

'నా సేన కోసం నావంతు'ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

సమావేశంలో మాట్లాడుతున్న చిలకం మధుసూదన్‌రెడ్డి

జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే నా సేనా కోసం నావంతు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేయాలని ఆపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ధర్మవరం పట్టణ, రూరల్, బత్తలపల్లి మండలాలకు సంబంధించిన బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నా సేన కోసం నావంతు లో భాగంగా ప్రజలకు అండగా ఉండేందుకు జనసేన పార్టీ కోసం తన వంతుగా రూ.1లక్ష పార్టీకి విరాళం అందించామని చిలకం తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం రూ.3.05 లక్షలు అందజేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు చిలకం మధుసూదన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

పాలిసెట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

రాష్ట్ర సాంకేతిక శాఖ శిక్షణ మండలి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రవేటు పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాల కొరకు నిర్వహించే పాలిసెట్ పరీక్షలకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జెవి. సురేష్‌బాబు తెలిపారు. ఈనెల 20వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ పాలిటెక్నిక్ కు దరఖాస్తు చేసుకునే వారు పదవ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని లేదా మార్చి 2024 లో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు అర్హులు అని తెలిపారు. దరఖాస్తు రుసుము 400 రూపాయలు ఉంటుందని, ఎస్సీ లేదా ఎస్టీ వారు అయితే వంద రూపాయలు మాత్రమే చెల్లించి ఆన్‌లైన్‌తో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పాలిసెట్ పరీక్ష ఏప్రిల్ 27వ తేదీన ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

ప్రజాశక్తి - మడకశిర

నియోజకవర్గ పరిధిలోని అగలి మండల పరిధిలోని మధుడి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన 10 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరినట్లు డి బ్లాక్ అధ్యక్షులు త్యాగరాజు తెలిపారు. మధుడి గ్రామానికి చెందిన బలిజ హనుమంతరాయ, ప్రసన్న, వీరభద్రప్ప, దేవన్న, భరత్, గోవిందప్ప తదితరులు నీలకంఠాపురంలో సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి , మాజీ ఎమ్మెల్యే సుధాకర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు త్యాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ లోకేష్, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌పార్టీలోకి చేరిన వారితో సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భీష్మ ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీష్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు జ్యోతి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాప్తాడు సిద్ధం బహిరంగ సభలో మీడియా ఫోటో గ్రాఫర్ బెస్త శ్రీకృష్ణపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎస్పీ మాధవరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బెస్త సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బెస్త చలపతి, ట్రెజరీ కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ జ్యోతి ప్రసాద్, కదిరి వెంకటేష్, రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు బెస్త జైసాయి, కేశవ, సాయిరాం, రవికుమార్, గురుశేఖర్, ప్రతాప్, అనీల్ , రవి తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఆలయంలో భీష్మ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీష్మ ఏకాదశి సందర్భంగా కాకినాడకు చెందిన పీఠాధిపతులు పరిపూర్ణానంద స్వామి చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నాగలక్ష్మి రాజు, కమిటీ సభ్యులు నాగభూషణం, గుర్రప్ప, చంద్రశేఖర్, కిష్టా తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి కదిరి అర్బన్

పట్టణంలోని 18,19వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ ముంతాజ్ తజ్మూల్, తజ్మూల్ వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పెద్ద ఎత్తున వార్డు సభ్యులు, యువకులు,మహిళలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఫారూఖ్, ఎస్.బి.శీన, సలాం, బీడీ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలోకి చేరిన వారితో కందికుంట వెంకటప్రసాద్

విలేకరిపై దాడి అమానుషం

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

రాప్తాడు లో జరిగిన సిద్ధం సభలో మీడియా ఫోటోగ్రాఫర్ శ్రీకష్ణ పై జరిగిన దాడిని పుట్టపర్తి బెస్త సంఘం నాయకులు ఖండించారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ మాధవరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు బెస్త చలపతి, ట్రెజరీ కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ జ్యోతి ప్రసాద్, కదిరి వెంకటేష్, రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు బెస్త జైసాయి, కేశవ, సాయిరాం, రవికుమార్, గురుశేఖర్, ప్రతాప్, అనీల్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : పాత్రికేయుల పై దాడి అమానుషమని రాప్తాడు సిద్ధం సభలో మీడియా ఫోటోగ్రాఫర్‌పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని అఖిల పక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మంగళవారం హిందూపురం కదిరి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అంబేద్కర్ సర్కిల్ లోఅంబేద్కర్ విగ్రహానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త పత్తి చంద్రశేఖర్, ఓడీసీ మండల అధ్యక్షులు మేకల ఈశ్వర్, టీడీపీ నాయకులు ఓబుళరెడ్డి, షబ్బీర్, మీసేవ సుధాకర్, మల్లికార్జున , సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, రమణ, మండల కార్యదర్శి శ్రీరాములు, రవి, కేశవ, జనసేన, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : రాప్తాడు సిద్ధం సభలో మీడియా ఫోటోగ్రాఫర్ శ్రీకష్ణ పై జరిగిన దాడికి నిరసనగా అఖిలపక్షం, జర్నలిస్టుల ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి శేఖర్ రెడ్డి, శంకర్ నాయుడు, రాజారెడ్డి, సోంపాలెం నాగభూషణ, తోట సరోజమ్మ, రైతు సంఘం వి.వి. రమణ, సిపిఐ రెడ్డప్ప, మూడే ప్రసాద్ నాయక్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : మీడియా ఫోటోగ్రాఫర్ శ్రీకష్ణపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టిడిపి, సిపిఐ నాయకులు డిమాండ్‌చేశారు. ఈ మేరకు వారితో పాటు స్థానిక విలేకరులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ రవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి ఆనంద్, అక్రమ్, రవికుమార్ రెడ్డి, రవి, హుస్సేన్, సిపిఐ శ్రీరామనాయుడు, విలేకరులు తదితరులు పాల్గొన్నారు

అమరాపురం : రాప్తాడు సిద్ధం సభలో మీడియా ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక విలేకరులు కోరారు. ఈ మేరకు వారు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ వెంకటసుబ్బయ్యకు అందజేశారు.

ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న బెస్తసంఘం నాయకులు

లేపాక్షి : రాప్తాడు సిద్ధం సభలో మీడియా ఫోటోగ్రాఫర్ శ్రీకష్ణపై జరిగిన దాడికి నిరసనగా అఖిలపక్షం, జర్నలిస్టుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు టిఎన్‌ఎస్‌ఎఫ్‌అభిలాష్ ఎస్‌ఎఫ్ఐ బాబావలి, ఎఐఎస్‌ఎఫ్ చంద్రశేఖర్, మండల కన్వీనర్ జయప్ప, కాంగ్రెస్ రామాంజనేయులు సిపిఐ శివప్ప, సిపిఎం ఫిరంగి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..